RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 284 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ బుధవారం 19 జూన్ 2024

# సీఎంతో డిప్యూటీ సీఎం భేటీ..!






ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చొని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా ముచ్చటిస్తూ నవ్వుకున్నారు కూడా.!. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు.

సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు. తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు.

# ఈవీఎంలపై సందేహం వ్యక్తం చేసిన మాజీ సీఎం జగన్.




ఆంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 18: ఏపీలో వెలువడిన ఫలితాల పైనా, తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఏపీలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను, 175 స్థానాలను గెలుచుకుంటామనే ధీమాతో ఉంటూ వచ్చిన వైసీపీ ఈ ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు మాత్రమే పరిమితం కావడం, టిడిపి అభ్యర్థులు గెలిచిన చోట్ల చాలావరకు భారీ మెజార్టీలు రావడం, టిడిపి, బిజెపి, జనసేన బలహీనంగా ఉన్న నియోజకవర్గాల్లోనూ ఆ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం వంటి వాటి పైన వైసిపి అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అనేక నియోజకవర్గల్లో వైసీపీ అభ్యర్థులు ఓటమి చెందారు. 120 కి పైగా అసెంబ్లీ స్థానాల్లో టిడిపి అభ్యర్థులకు 50 వేలకు పైగా ఓట్ల మెజారిటీ రావడం వంటివి అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఏపీలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేసినా, ఈ స్థాయిలో ఓటమి ఎదురు కావడాన్ని వైసిపి అధినేత జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు. ముంబై నార్త్ వెస్ట్ లోక్ సభ నియోజకవర్గంలో షిండే వర్గానికి చెందిన శివసేన అభ్యర్థి రవీంద్ర వైఖరి వ్యవహారం పైన దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. తాజాగా ఏవీఎంల పనితీరుపై వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈవీఎం ల పనితీరుపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వత ఈవీఎంలపై జగన్ మొదటిసారిగా స్పందించారు. న్యాయం జరగడం మాత్రమే కాదు అది జరిగినట్టు కనిపించాల్సిన అవసరం కూడా ఉందంటూ జగన్ వ్యాఖ్యానించారు. ఈ విధంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే అది బలంగా కనిపించాల్సిందేనంటూ జగన్ ట్వీట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్య దేశాలలో కూడా ఎన్నికల ప్రక్రియలో పేపర్ బ్యాలెట్ లను ఉపయోగిస్తున్నారని, అలాంటి దేశాల్లో ఈవీఎంలను వినియోగించడం లేదని జగన్ గుర్తు చేశారు. ఈవీఎంలకు బదులుగా పేపర్ బ్యాలెట్ లను ఉపగించాలని జగన్ అభిప్రాయపడ్డారు.

# లోక్ సభ స్పీకర్ గా దగ్గుబాటి పురందేశ్వరి.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18: కేంద్రం లో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులకు శాఖల కేటాయింపు కూడా పూర్తయింది. ఈ క్రమంలోనే కేంద్రమంత్రులు ఒక్కొక్కరుగా బాధ్యతలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మరో కీలకమైన లోక్‌సభ స్పీకర్ ఎవరు అనే చర్చ మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. లోక్‌సభ స్పీకర్ కుర్చీలో ఎవర్ని కూర్చోబెట్టాలా అని బీజేపీ హై కమాండ్ తర్జన భర్జన పడుతోంది. ఈ క్రమంలోనే స్పీకర్ పదవి రేసులో ప్రముఖంగా ఇద్దరి పేర్లు వినిపిస్తున్నాయి. ఏపీలోని రాజమండ్రి నుంచి గెలిచిన ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. ఒడిశాలోని కటక్ నుంచి ఎంపీగా గెలిచిన భర్తృహరి మహతాబ్‌ల వైపే బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

# ఏపీలో ప్రభుత్వ పథకాలకు కొత్త పేర్లు.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18: ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలోని వివిధ పథకాల పేర్లను మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి'గా పేరు మార్చారు. ఇక వైఎస్సార్ కళ్యాణమస్తు పథకానికి 'చంద్రన్న పెళ్లి కానుక'గా పేరు మార్చారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు అధికారులు ఈ ఉత్తర్వులు జారీ చేశారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాలను ఇకపై 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్' గా మార్చారు. వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి 'ఎన్టీఆర్ విద్యోన్నతి' అని పేరు పెట్టారు. జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం పేరును 'సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రోత్సాహకం'గా నామకరణం చేశారు. ఇక వాలంటీర్ వ్యవస్థ కొనసాగింపుపై మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి స్పందించారు. రాజీనామాలు చేయకుండా ఉద్యోగంలో ఉన్న వాలంటీర్లతో పని చేయించుకుంటామన్నారు. వైసీపీ నేతలు బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్ల నుంచి మెయిల్స్, ఫోన్ కాల్స్ వస్తున్నాయని.. ఉద్యోగాలకు రాజీనామా చేసిన వాలంటీర్లను తిరిగి తీసుకోమని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. జులై 1వ తేదీనే లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. రూ. 4వేల పింఛన్‌తో పాటు మూడు వేలు కలిపి రూ. 7 వేలు అందిస్తామన్నారు.

# జగన్ కంచుకోట బద్దలు..!!




2లో

# మీరు గెలిస్తే ఈవీఎంలు చక్కగా పనిచేసినట్టు.... లేకపోతే పనిచేయనట్టా.?

2లో

- మంత్రి నారా లోకేశ్.

-ఇటీవలి ఎన్నికల్లో ఈవీఎంల పనితీరుపై జగన్ సందేహాలు.



# ఎస్సీ రిజర్వు సీటుగా పులివెందుల.?

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎస్సీ రిజర్వ్ సీటుగా పులివెందుల.?




ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18:
పులివెందుల అంటే వైఎస్సార్ ఫ్యామిలీయే గుర్తుకు వస్తుంది. 1978లో తొలిసారిగా వైఎస్సార్ ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచారు. ఆనాటి నుంచి వైఎస్సార్ కుటుంబమే పులివెందులలో రాజ్యమేలుతోంది.వైఎస్సార్ తరువాత వైఎస్ వివేకాందరెడ్డి, వైఎస్ విజయమ్మ, వైఎస్ జగన్ ఇలా ఎమ్మెల్యేలుగా ఉంటూ వచ్చారు. 2014 నుంచి పులివెందుల అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేస్తున్న జగన్ 2024లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టారు.

పులివెందుల ఇద్దరు సీఎంలను అందించింది. వైఎస్సార్ జగన్ ఇక్కడ నుంచే ప్రాతినిధ్యం వహిస్తూ సీఎం లు అయ్యారు. మరి రాజకీయంగా చూస్తే ఎంతో విశిష్టతను సంతరించుకున్న పులివెందుల సీటు 2029 నాటికి వైఎస్ జగన్ పోటీ చేసేందుకు వీలు కల్పించదా అన్న చర్చకు ఆస్కారం ఏర్పడుతోంది. అంతే కాదు పులివెందుల ఎస్సీ సీటుగా మారుతుంది అని అంటున్నారు

దానికి కారణాలు చూస్తే కనుక చాలానే ఉన్నాయని చెబుతున్నారు. ఏపీలో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 175 సీట్లకు గానూ 11 సీట్లను మాత్రేమ వైసీపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో 2029 నాటికి అధినేత జగన్ ని సైతం ఓడించడానికి టీడీపీ పావులు కదుపుతోంది అని అంటున్నారు.

దానికి కలసి వచ్చిన అవకాశం 2926 నాటికి జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అని చెబుతున్నారు. అలా పునర్విభజనలో జగన్ పులివెందుల సీటు ఎస్సీ రిజర్వుడు గా మరితే అది వైసీపీకి భారీ దెబ్బ పడే చాన్స్ ఉంది అని అంటున్నారు

మరి అసెంబ్లీ లోక్ సభ నియోజకవర్గాల డీ లిమిటేషన్ ప్రక్రియ మరో రెండేళ్లలో స్టార్ట్ అవుతుంది అని అంటున్నారు అయితే దేశంలో తాజా జనాభా గణన ఆధారంగా అసెంబ్లీ లోక్‌సభ నియోజకవర్గాల సరిహద్దులను పునర్విభజన చేయడానికి డీలిమిటేషన్ కమిషన్‌లు ఏర్పాటు చేయబడ్డాయని అంటున్నారు.

ఈ విధంగా చేసే ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల డీలిమిటేషన్ తో పాటు రొటేషన్ కూడా ఉంటుందన్నది తెలిసిందే. అలా . ఒక్క నియోజకవర్గం కూడా శాశ్వతంగా ఎస్సీ లేదా ఎస్టీ రిజర్వ్డ్‌గా ఉండకుండా రొటేషన్ విధానంలో రిజర్వ్డ్ నియోజకవర్గాలు మార్చబడుతూ వస్తున్నాయి.

మరో వైపు చూస్తే భారత రాష్ట్రపతి ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్ ఎన్నికల కమిషన్‌తో కలిసి పని చేస్తుంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు కూడా ఇందులో సభ్యులుగా ఉంటారు. అలా ఈ నియోజకవర్గాల పునర్విభజనను చేపడుతుంది. అలాగే డీ లిమిటేషన్ మీద చర్యలు తీసుకుంటుంది. ఒక్కసారి ఈ కమిషన్ కమిషన్ తీసుకున్న నిర్ణయాలను ఎవరూ ఎక్కడా ప్రశ్నించలేరు. ఎందుకంటే అంతలా చట్టబద్ధత కలిగిన కమిషన్ గా ఇది ఉంటుంది.

దీనికి ముందు చూస్తే రెండు దశాబ్దాల క్రితం 2006లో అసెంబ్లీ లోక్ సభ నియోజకవర్గల పునర్విభజన జరిగింది. ఆ సమయంలో ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ అధికారంలో ఉన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ తనకు అనుకూలంగా డీ లిమిటేషన్ తో పాటు పునర్విభజన చేసుకుందని టీడీపీ గగ్గోలు పెట్టింది

అలా తెలుగుదేశం పార్టీ పునర్విభజన ప్రక్రియను తీవ్రంగా విమర్శించింది, ఇది అప్పటి కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందని ఆరోపించింది. కానీ చివరికి అవే అమలులోకి వచ్చాయి. టీడీపీ ఏమీ చేయలేక పోయింది. ఇపుడు అధికారంలో టీడీపీ ఉంది. దాంతో వైసీపీ మీదనే 2026లో జరిగే డీలిమిటేషన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ఏపీలో చూస్తే 2026లో అసెంబ్లీ నియోజకవర్గాల డీలిమిటేషన్ రాజకీయంగా వైసీపీ మీదనే గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అంతా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో చూస్తే అసెంబ్లీ పునర్విభజన ప్రక్రియలో భాగంగా జగన్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులను ఎస్సీ నియోజకవర్గంగా మార్చేందుకు సైతం చూస్తారు అని అంటున్నారు

అలా కేంద్రంలోని ఎన్డీయేను, కమిషన్‌ను ఏపీ సీఎం చంద్రబాబు ప్రభావితం చేసే అవకాశం ఉందన్న ఆందోళన వైసీపీ నేతలలో అపుడే మొదలైంది అని అంటున్నారు. అసలే రాజకీయ చాణక్యుడు అయిన చంద్రబాబు 2026లో జరిగే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ద్వారా వైసీపీ రాజకీయ అవకాశాలను పూర్తిగా దెబ్బ తీస్తారని కూడా తలచుకుని కలవరపడుతున్నారుట. ఒకవేళ వైసీపీ గెలిచి జగన్ అధికారంలోకి వచ్చి ఉంటే చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పాన్ని ఎస్సీ నియోజకవర్గంగా చేసి ఉండేవారు అని కూడా టీడీపీ సానుభూతిపరులు భావిస్తున్నారు. అలాంటి చర్య వల్ల 2029 నాటికి కూడా టీడీపీ కోలుకోకుండా ఉండేదని వారు అభిప్రాయపడుతున్నారు.

ఇపుడు టీడీపీ చేతిలో అధికారం ఉంది. దాంతో పాటు ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం చూసుకుంటే 2014 నాటి కంటే కూడా అసెంబ్లీ నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంటున్నారు. అలా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 26 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 225కి పెరుగుతాయని అంటున్నారు. దీంతో 2029 ఎన్నికల్లో గెలుపు కోసం అలాగే వైసీపీని రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తీయడం కోసం టీడీపీ వచ్చిన ఈ అవకాశాలను ఏ మాత్రం వదులుకోదు అనే అంటున్నారు. మొత్తానికి పులివెందుల ఎస్సీ రిజర్వు అయితే మాత్రం జగన్ కొత్త సీటుని 2029లో వెతుక్కోవాల్సిందే అని అంటున్నారు.

# మీరు గెలిస్తే ఈవీఎంలు చక్కగా పనిచేసినట్టు.... లేకపోతే పనిచేయనట్టా.?

**- మంత్రి నారా లోకేశ్.**
**-ఇటీవలి ఎన్నికల్లో ఈవీఎంల పనితీరుపై జగన్ సందేహాలు.**
**-జగన్ ట్వీట్ పై మండిపడుతున్న టీడీపీ నేతలు.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18:
ఇటీవలి ఎన్నికల్లో ఈవీఎంల పనితీరుపై మాజీ సీఎం జగన్ సందేహాలు లేవనెత్తుతూ ట్వీట్ చేయడం తెలిసిందే. దీనిపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. 2019 ఎన్నికలప్పుడు ఈవీఎంల పనితీరు భేష్ అంటూ జగన్ చేసిన వ్యాఖ్యల వీడియోను టీడీపీ నేతలు షేర్ చేస్తూ, వైసీపీ తీరును ఎండగడుతున్నారు. తాజాగా, ఈ అంశంపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించారు. "ప్రజా తీర్పును అంగీకరించాల్సిందే జగన్. మీకు ప్రజాస్వామ్యం అంటే గిట్టదు. ప్రజల హక్కులను పరిరక్షించడానికి ఏర్పాటైన సంస్థలు, వ్యవస్థలు, వేదికలను మీరు క్రమంగా నాశనం చేస్తూ వచ్చారు. ఏపీ ప్రజలు ఏళ్ల తరబడి సమష్టి కృషితో నిర్మించుకున్నవాటిని మీరు ఒక్క దెబ్బతో కూల్చేశారు. మీరు 2019లో గెలిచినప్పుడేమో ఈవీఎంలు చక్కగా పనిచేసినట్టా...! ఇప్పుడు మీరు 2024లో ఓడిపోతేనేమో ఈవీఎంలపై నిందలు వేస్తారా...! ఎంతటి నయవంచన! మీరు మీ పదవీకాలంలో విఫలమయ్యారని, అందుకే ప్రజలు మిమ్మల్ని పూర్తిగా తిరస్కరించారని ఇకనైనా మీరు గుర్తిస్తే బాగుంటుంది. అన్నట్టు... ఫర్నిచర్ ను తిరిగి ఎప్పుడు అప్పగిస్తున్నారు? పేదల కోసం ఉపయోగించాల్సిన రూ.560 కోట్ల డబ్బును మీ రుషికొండ ప్యాలెస్ కోసం ఎందుకు ఖర్చుపెట్టారు? ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ ప్రశ్నలకు సమాధానాలు కోరుతున్నారు" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

# మాతో టచ్‌లో ఎన్డీయే నేతలు

**మోదీ ప్రభుత్వం మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశముందన్న రాహుల్ గాంధీ**
**ఎలాంటి వివక్ష లేకుంటే ఇండియా కూటమి మెజార్టీ దక్కించుకునేదని వ్యాఖ్య**
**చేతులు కట్టేసిన పరిస్థితుల్లో పోరాడామన్న రాహుల్ గాంధీ**



ఆంధ్ర ప్రగతి జూన్ 18:
న్యూఢిల్లీ : కేంద్రంలో అధికారంలోఉన్న ఎన్డీయే కూటమిని ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నేతృత్వం లోని కూటమిలో తీవ్ర అసంతృప్తి ఉందని, దానిలోని కొందరు తమతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఓ ఆంగ్ల మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈమేరకు ఆయన మాట్లాడారు. అయితే ఎవరు తమతో టచ్‌లో ఉన్నారో ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. " మోడీ నేతృత్వం లోని కూటమి మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశం ఉంది. అది బలహీనంగా ఉండడంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూల్చేయవచ్చు" అని వ్యాఖ్యానించారు. అలాగే ఎన్నికల వేళ మోడీ చేసిన ప్రసంగాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. "మీరు విద్వేషాన్ని వ్యాప్తి చేసి , దాని ఫలితాలను పొంది ఉండొచ్చు.అయితే ఈసారి ఆ ఆలోచనలను ప్రజలు తిరస్కరించారు. ఎటువంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే, విపక్ష ఇండియా కూటమి నిస్సందేహంగా మెజార్టీ దక్కించుకొని ఉండేదన్నారు. మా చేతులు కట్టేసిన పరిస్థితుల్లో మేం పోరాడాం. అలాంటి సమయాల్లో ఏం చేయాలో ప్రజలకు కచ్చితంగా తెలుసు" అని అన్నారు. ఈసారి బీజేపీ 240 సీట్లు మాత్రమే దక్కించుకోవడంతో ఎన్డీయే కూటమి పక్షాలపై ఆధారపడక తప్పలేదు. మరోవైపు కాంగ్రెస్ గతంతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన చేసింది. ఈసారి 99 స్థానాలు దక్కించుకుంది. ఇంటియా కూటమి పార్టీలకు 230 కి పైగా సీట్లు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ నుంచి స్పందన వచ్చింది.

# జగన్ కంచుకోట బద్దలు..!!

**ఆంధ్ర ప్రగతి అమరావతి:**




అధికారం తలకెక్కితే ఎన్నో అనర్థాలకు కారణం అవుతుందని%ఔ%తీరా తప్పు తెలుసుకునే లోపు జరగాల్సిన పూడ్చలేని నష్టం జరిగిపోతుందని సీనియర్ నాయకులు చెప్తుంటారు.ఇప్పుడు ఇది మాజీ సీఎం జగన్ కు సరిగ్గా సరిపోయేలా ఉంది.వైసీపీకి, జగన్ కు రాయలసీమ పెట్టని కోట. కూటమి గెలుస్తుందని చెప్పిన పోస్ట్ పోల్ సర్వేలన్నీ%ఔ% రాయలసీమలో జగన్ మెజారిటీ సీట్లు వస్తాయని, పట్టు నిలుపుకుంటారని అంచనా వేశాయి. అలాంటి చోట కూడా జగన్ పార్టీ నామరూపాల్లేకుండా తుడిచిపెట్టుకు పోయింది. స్వయంగా కడపలోనే వైసీపీ ఓడిపోయిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఈవీఎంలు, నాయకుల నోటి దూల, అవినీతి ఇలా చెప్పుకుంటూ తమను తాము సర్దిచెప్పుకుంటున్నా%ఔ% జగన్ మూలల్లోకి తొంగి చూసుకుంటున్నట్లు ఉన్నారు. అందుకే పోయిన చోట వెతుక్కునే పనిలో పులివెందులకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. వైఎస్ ఫ్యామిలీ అడ్డాగా ఉన్న కడప జిల్లాలో%ఔ% ఆ మాటకొస్తే పులివెందులలోనూ వారి పునాదులు కదిలాయి. కూటమి దెబ్బకు వైఎస్ సెంటిమెంట్ ఏమాత్రం పనిచేయలేదు. దీంతో జగన్ మొదట సొంత జిల్లా పై ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది. రెండ్రోజుల పాటు జగన్ పులివెందులలోనే ఉండటంతో పాటు సీమ నేతలు, కార్యకర్తలతో భేటీ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సీట్లు ఓడిపోయినా%ఔ% క్యాడర్ మిగిలింది. కానీ, క్యాడర్ తీవ్ర అసంతృప్తిలో ఉన్న నేపథ్యంలో, క్యాడర్ చేజారిపోకుండా ఉండాలన్న ఉద్దేశంతో జగన్ పులివెందుల పర్యటనకు వెళ్తున్నట్లుగా కనపడుతోంది.ఓడినా%ఔ% జనంతోనే ఉండేందుకు షర్మిల స్పీడ్ గా అడుగులు వేస్తుండటం, మరోవైపు కూటమి దెబ్బకు కోలుకోలేని దెబ్బతిన్న తన క్యాడర్ కాపాడుకునేందుకే ఈ హడావిడి పర్యటన చేపట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

# ఏపీ అడ్వొకేట్ జనరల్ గా దమ్మాలపాటి శ్రీనివాస్



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18:
ఏపీలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. సీఎం చంద్రబాబు ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్ ను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.దమ్మాలపాటి శ్రీనివాస్ కు అడ్వొకేట్ జనరల్ పదవి కొత్త కాదు. ఆయన గతంలో 2014 నుంచి 2019 వరకు ఏజీగా పనిచేశారు. మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో ఏజీ పదవి దమ్మాలపాటికే దక్కుతుందని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో దమ్మాలపాటి శ్రీనివాస్, ఆయన కుటుంబం పైనా రాజధాని భూముల విషయంలో కేసులు నమోదయ్యాయి. తనపై నమోదైన కేసులను ఆయనే వాదించుకున్నారు. అంతేకాదు, టీడీపీ ముఖ్య నేతలపై కేసులను కూడా హైకోర్టులో దమ్మాలపాటి శ్రీనివాసే వాదించారు. కొన్ని పెండింగ్ కేసుల్లోనూ ఆయనే వాదిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కొత్త అడ్వొకేట్ జనరల్ గా దమ్మాలపాటి నియామకం పెద్దగా ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 19 జూన్ 2024

# నిరుద్యోగులను మోసం చేస్తున్న కోచింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
రాష్ట్రంలో మెగా డీఎస్సీ కోసం నిరుద్యోగులు గత ఐదు సంవత్సరాల నుంచి వేచి చూస్తూ ఉన్నారు ఎప్పుడు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం రాకతో మెగా డీఎస్సీ పేరుతో 16347 తో నోటిఫికేషన్ రావడం జరిగింది. నిరుద్యోగులు డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారు దీన్ని ఆసరా చేసుకుని కొన్ని కోచింగ్ సెంటర్లు మాది మంచి ఫ్యాకల్టీ మాది మంచి ఫ్యాకల్టీ డీఎస్సీలో మా కోచింగ్ సెంటర్లో ఎంతోమందికి ఉద్యోగాలు సాధించిన కోచింగ్ సెంటర్ మాదే అంటూ వారిని మభ్యపెడుతూ కోచింగ్ సెంటర్లో చేర్పించుకొని సరైన ఫ్యాకల్టీ ఇవ్వకుండా అతికే ఫీజులు వసూలు చేస్తున్నారు. ఎప్పుడు కనిపించని కోచింగ్ సెంటర్లు కూడా ఇప్పుడు డీఎస్సీ పేరు చెప్పుకుంటూ కొత్త కోచింగ్ సెంటర్లు ఓపెన్ చేస్తున్నారు వీటికి పరిమిషన్ ఎలా ఇస్తున్నారు. దీని ద్వారా నిరుద్యోగులు చాలా నష్టపోతున్నారు ఒకవైపు నోటిఫికేషన్ లేక మరోవైపు ఉపయోగాలు లేక నోటిఫికేషన్ వచ్చిన సరేనా ఫ్యాకల్టీ లేక నిరుద్యోగులు చాలా నిరాశ పడుతున్నారు కనుక ఫ్యాకల్టీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్రం యువజన సమైక్య డివైఎఫ్ఐ గా అధికారులను కోరుతున్నామని డివైఎఫ్ఐ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు వంశీ, శివ లు అన్నారు చర్యలు తీసుకుని లేనియెడల కోచింగ్ సెంటర్లపై ఆందోళనలకు సిద్ధమవుతామని వారు తెలిపారు.

# వాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణపై పార్లమెంటులో ఆమోదం పొందేలా చేయాలి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
ఆంధ్రప్రదేశ్ వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్దరించాలని సత్యపాల్ కమిటీ, కారెం శివాజి కమిటీలు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆనాడు 2017లో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే కేంద్ర సంస్థ ఆర్జీఐ ఆ తీర్మానంలో సవరణలు చెయ్యమని రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపితే 2018 సం" చివరలో సవరణలు చేసి ఆర్.జి.ఐ కి పంపింది.

ఇలా అప్పుడు కాలం గడవటం,కొత్తప్రభుత్వం వైసీపీ రావటం ఆ తీర్మానాన్ని పక్కకు నెట్టి 2023లో కేవలం 4 జిల్లాల వాల్మీకులని మాత్రం ఎస్టీలుగా చెయ్యమని శ్యాంయిల్ ఆనంద్ కమిటీ సిపార్స్ చేస్తే అసెంబ్లీలో తీర్మానము చేసి కేంద్రానికి గత ప్రభుత్వం పంపితే కేంద్రం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని కాబట్టి ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు కేంద్రానికి అవసరం కాబట్టి ఇప్పుడే వాల్మీకులకు న్యాయం జరుగుతుందనే రాష్ట్రంలోని 42 లక్షల వాల్మీకుల్లో ఆశ కలుగుతుందని ,సత్వరమే రాష్ట్రప్రభుత్వం గత తీర్మానాన్ని అనుసరించి ప్రధానిని ఒప్పించి పార్లమెంటులో ఆమోదం పొందేలా కార్యాచరణ చేపట్టాలని ఎంవిఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న,రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్ గోపాల్,రాష్ట్ర సహాయ కార్యదర్సులు జయరామ్,మధుగోపాల్,

# ప్రవర్తన నియమావళిపై అవగాహన పెంచుకోండి.

## -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 18:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తన నియమావళి, సిసిఏ, కండక్ట్ రూల్స్ పై ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కలెక్టరేట్ సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సీసీఏ రూల్స్, కండక్ట్ రూల్స్ పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మజ, అన్ని సెక్షన్ల సూపర్డెంట్ లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సీసీఏ రూల్స్, కండక్ట్ రూల్స్ పై పూర్తిస్థాయి అవగాహన కల్పించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగి తన విధులలో విరుద్ధంగా ప్రవర్తించి... అతిక్రమించిన ఎడల ఎలాంటి చర్యలు తీసుకోవాలి, విచారణ ఎలా చేపట్టాలి అనుసరించాల్సిన విధివిధానాలపై క్షుణ్ణంగా తెలుసుకుని ఫైళ్లను సర్కులేట్ చేస్తే పై అధికారులకు ఇబ్బందులు ఉండవని ఆయన సూచించారు. గతంలో సిసిఏ రూల్స్ అతిక్రమించిన సిబ్బందికి విధించిన క్రమశిక్షణ చర్యల దస్త్రాలను పరిశీలించుకోవాలన్నారు. సీసీఏ రూల్స్, కండక్ట్ రూల్స్ పై సెక్షన్ కు కేసు స్టడీ ఇచ్చి దానిపై నివేదికలు తెప్పించుకోవాలని డిఆర్ఓ ను జెసి ఆదేశించారు. ప్రతి ఉద్యోగి హాజరు వేళలు, హాజరు రిజిస్టర్, కార్యాలయానికి ఆలస్యంగా హాజరవుట, పని వేళల్లో కార్యాలయాన్ని వదిలి వెళ్ళిపోవుట, యాదృచ్ఛిక సెలవు, నిర్వహించాల్సిన రిజిస్టర్లు తదితర ప్రాథమిక సూత్రాలు తెలిసి ఉండాలన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి.

## సిఐటియు డిమాండ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నంద్యాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు జి సేబారాణి అధ్యక్షతన సిఐటి యు జిల్లా కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. వి. యేసురత్నం ఏ నాగరాజు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మల మాట్లాడుతూ చిన్నపిల్లలకు బాలింతలకు గర్భవతులకు గత 40 50 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అంగన్వాడి వర్కర్ల యొక్క సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేయడం తప్ప వారికి న్యాయం చేయడం లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత్త ప్రభుత్వం మంత్రుల కమిటీ అనేక డిమాండ పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఇచ్చినటువంటి సర్కులర్లను ఇప్పుడు కొత్తగా ఏర్పడినటువంటి ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. నేటికీ అంగన్వాడి సెంటర్లకు సరుకులు సరఫరా కావడం లేదని వాటిని సెంటర్లోకి సరఫరా చేయాలని కోరారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు ప్రకారం గ్రాసిటీ అమలు చేయాలని వారు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అమలు చేయాలి. అంగన్వాడి వర్కర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి జీవితంలోసగం పెన్షన్ ఇవ్వాలి. గత ప్రభుత్వం 2017 నుంచి టీఏడీఏలు ఇవ్వలేదని ఈ ప్రభుత్వమైనా టిఎడిఎ ఇచ్చి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ఆదుకోవాలని కోరారు. హౌస్ రెంట్లు కరెంట్ బిల్లులు వెంటనే ఇవ్వాలి. కూరగాయ బిల్లులు సక్రమంగా రావడం లేదని ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు అంగన్వాడి వర్కర్లకు ఇవ్వాలి. మెనూ చార్జీలను పెంచి ఇవ్వాలన్నారు. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి అంగన్వాడి వర్కర్స్ పైన రాజకీయ వేధింపులు కక్ష సాధింపు చర్యలు లేకుండా చూడాలి. గత ప్రభుత్వం మంత్రుల బృందం ఒప్పుకున్న డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో డి నిర్మలమ్మ వెంకట లక్ష్మమ్మ రవణమ్మ సునీత నాగరాణి సరస్వతమ్మ నాగలక్ష్మి నాగమద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంకు పంట నష్టాన్ని వివరించండి

## -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 18:
గత సంవత్సరం రబీ సీజన్ లో పంట నష్టపోయిన వివరాలను ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీంకు స్పష్టంగా నివేదించాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన చాంబర్లో కేంద్ర కరువు బృంద పర్యటనపై జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర బృందం టీమ్ లీడర్, న్యూఢిల్లీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్పెండేచర్ డైరెక్టర్ చిన్మయ గాట్మేర్ (ఐఏఎస్), తాగు నీరు, పారిశుద్ధ్యశాఖ డిప్యూటీ అడ్వైజర్ (పీహెచ్) ఆషిస్ పాండే, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సెక్రటరీ అరవింద కుమార్ సోని సభ్యుల బృందం ఈ నెల 20వ తేదీన జిల్లాకు రానుందని, కేంద్ర కరవు బృందం పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, కరవు తీవ్రతను ఆ బృంద పరిశీలకులకు సమగ్రంగా వివరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులను ఆదేశించారు. కరువుకు సంబంధించి 13 మండలాల్లో 36,389 హెక్టార్లలో పప్పు సెనగలు, 4,116 హెక్టార్లలో మినుములు, 2,076 హెక్టార్లలో పొగాకు, 12,908 హెక్టార్లలో జొన్న పంటలకు జరిగిన నష్టాన్ని స్పష్టంగా, అర్థమయ్యే రీతిలో ఇంటర్ మినిస్టీరియల్ టీంకు వివరించాలన్నారు. తమ్మరాజు పల్లి లోని వాటర్ స్కీము, కోయిలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామం, ఉయ్యాలవాడ మండలంలోని హరివరం గ్రామాలలో కేంద్ర కరవు బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న నేపథ్యంలో వివిధ పంటలను సాగు చేసి నష్టపోయిన రైతులతో ముఖాముఖి నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి నష్టపోయిన పంటల ఫోటోలను ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించాలన్నారు. అలాగే పశుగ్రాస కొరత వల్ల తగ్గిన పాల ఉత్పత్తి, కరువు మండలాల్లో కూలీలకు కల్పించిన పనులు, ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా, రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు నివేదికలను సిద్ధం చేసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి మురళీ కృష్ణ, ఉద్యాన శాఖ అధికారి నాగరాజు, భూగర్భ జల శాఖ డిడి రఘురాం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ మనోహర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా స్థాయి చదరంగం జట్ల ఎంపిక




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సంజీవ నగర్ లో ఉన్న సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ ఆవరణలో 11 సంవత్సరాల లోపు బాల బాలికల నంద్యాల జిల్లా చదరంగం జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి జి.రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శాంతినికేతన్ విద్యాసంస్థల గౌరవ సలహాదారు సుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు,పతకాలు అందజేశారు.బాలుర విభాగంలో మోక్షిత్ కుమార్, హెూమేశ్వర్,బాలికల విభాగంలో శాన్వీ,శాలిని వరుసగా ప్రధమ,ద్వితీయ స్థానాలలో నిలిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఎంపికైనటువంటి క్రీడాకారులు నంద్యాల జిల్లా తరఫున భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారు.ఈ కార్యక్రమంలో అర్బిటర్లు సుజాత,సునిత్ కుమార్,శాలెం మనికుమర్, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కర్మ ఫలాలు అశాశ్వతాలు కానీ అనివార్యాలు

## -డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూన్ 18:
మానవుడు తాను ఆచరించిన కర్మల యొక్క ఫలితాల నుండి తప్పించుకొనలేడని, పుణ్యమైన, పాపమైనా మానవుడు ఏ కర్మ చేస్తాడో దాని ఫలితాన్ని పొందుతాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం, విరూపాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఒక పని చేయునపుడు అది మంచిదా? లేదా చెడ్డదా? దాని వలన ఏవిధమైన ఫలం రాబోతుంది? అని గ్రహించక కర్మలాచరించేవాడు తత్ఫలం అనుభవించవలసిందనే భావన మనసులో ఉంటే మానవుడు తప్పిదాలు చేయడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రహ్లాద యాదవ్, శ్రీ వారి సేవకులు జి. సత్యనారాయణ, తి.తి.దే.ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, సోమేశ్వర రెడ్డితో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబన్ ఆధ్వర్యంలో ఉచిత ఒడుగుల శిబిరం విజయవంతం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
నంద్యాల పట్టణం శ్రీనివాస్ నగర్ లోని నూర్ నర్సింగ్ హోమ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఉచిత ఒడుగుల శస్త్ర చికిత్స శిబిరాన్ని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫారుక్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

దాదాపు 40 సంవత్సరాలుగా ముస్లిం, దూదేకుల నిరుపేదల పిల్లలకు అధునాతన, శాస్త్రీయ, సంప్రదాయ పద్ధతులతో ఉచితంగా ఒడుగుల శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ బాబన్ కి ఫరూక్ అభినందించారు

డాక్టర్ బాబన్ మాట్లాడుతూ ఎలాంటి కోత, కుట్టు లేకుండా, రక్తస్రావం జరగకుండా ప్లాస్టిక్ బెల్ అనే డివైజ్ ఉపయోగించి ఉచిత ఒడుగుల వైద్య శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈరోజు దాదాపు 200 మందికి పైగా ఒడుగుల చికిత్స నిర్వహించి ప్రతి ఒక్కరికి ఎర్రని వస్త్రము, మందులు, బ్రెడ్ పూర్తి గా ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు.

మా ఈ కార్యక్రమా నికి విచ్చేసి మమ్మల్ని అభినందించిన మినిస్టర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.



ఈ కార్యక్రమంలో దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోశాధికారి దస్తగిరి పర్ల, జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి,జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, నంద్యాల పట్టణ అధ్యక్షుడు షేక్షావలి, సెక్రటరీ ఆదాం సాహెబ్ పట్టణ కోశాధికారి సోమశేఖర్, సీనియర్ నాయకులు వన్నూరు, సీడ్స్ బాబు,క్రాంతి, యూత్ అధ్యక్షుడు గబ్బర్ దస్తగిరి, యూత్ సెక్రటరీ దహిత హుస్సేన్, డిజిటల్ దస్తగిరి, బాలు, బ్యాంక్ అబ్దుల్లా, నూర్ భాషా పత్రిక మీడియా ఎడిటర్ నాగూర్ వలి, నూర్ నర్సింగ్ హోమ్ సిబ్బంది దయాకరు రంగ మౌలాలి లక్ష్మీ వరలక్ష్మి నాగమణి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి.

**-మున్సిపల్ కమిషనర్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 18:
జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో నిరుపేదలకు రాయితీపై ఆహారాన్ని అందించే అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గతంలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన భవనాల్లో సచివాలయాలు, ఇతర ప్రభుత్వ భవనాలు ఉంటే, వాటిని అనువైన ప్రదేశానికి షిఫ్ట్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వాటిని అన్నా క్యాంటీన్లకు వినియోగించుకునేందుకు అవసరమైన ఫర్నిచర్, విద్యుత్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు ఆర్థిక అంచనాలు రూపొందించి వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# నంద్యాల సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో రికార్డు తనిఖీ

**-కొమ్ము పాలెం శ్రీనివాస్ : నంద్యాల డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
ఉమ్మడి జిల్లాలో మానిటరింగ్ రిలీఫ్ పెండింగ్ ఉన్న వివరాలు కర్నూలు జిల్లాలో 3 కోట్లు. నంద్యాల జిల్లాలో 1 కోటి 6 లక్షలు. నంద్యాల జిల్లాలో 18-6-2024 తేదీన పొన్నాపురం కాలనీలో ,ఉన్న సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టి పై జరిగిన దాడులు వివరాల గురించి ,నంద్యాల జిల్లా ఏర్పడినప్పుడు నుండి నేటి వరకు జరిగిన సంఘటనలపై కొమ్ము పాలెం శ్రీనివాస్ తనిఖీ చేపట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 363 కేసుల రిజిస్టర్ అయినాయి (ఎస్సీల పైన 329 కేసులు, ఎస్టీల పైన 34 కేసులు, రిజిస్టర్ అయినట్లు తెలియజేశారు) నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుండి డిసెంబర్ 20 23 నాటికి 181 కేసులకు మానిటరింగ్ అందించారు, అయినప్పటికీ ఈ ఆరు నెలల కాలంలో నంద్యాల జిల్లాలో 1కోటి 6 లక్షల రూపాయలు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వానికి పంపారని తెలిపారు, ఇప్పటికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 కోట్ల 6 లక్షల రూపాయలు బాధితులకు మానిటరీ రిలీఫ్ అందించవలసి ఉంది.

ప్రత్యేక చట్టాన్ని రెవిన్యూ, పోలీస్, అధికారులు నివేదికలో జాప్యం ఉన్నట్లు గుర్తించడం జరిగింది. పోలీస్ అధికారులు చార్జ్ షీట్ 60 రోజుల్లోనే ఎక్కువ చార్జ్ సీట్ పూర్తి చేశారని, 60 రోజులు దాటిన వివరాలు తక్కువ ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఉమ్మడి జిల్లాలో గత 6 నెలల నుండి మానిటరింగ్ రిలీఫ్ కొరకు కర్నూలు జిల్లా3 కోట్లు. నంద్యాల జిల్లా 1కోటి 6 లక్షల రూపాయలు



మంజూరు కొరకు ,రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ల ఆదేశాల మేరకు పంపారని ,కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వాటిని మంజూరు చేయాలని తెలిపారు .నూతన అమెండ్మెంట్ రూల్స్ 2016, 12( 4 )ప్రకారం ప్రధానంగా హత్యకు గురైన వారికి అనుబంధం 1 అండ్ 2 తో కలిపి నిర్ణయించిన ప్రకారం ధన, వస్తు, సహాయాన్ని 7 రోజుల్లో గా బాధితులకు వారి కుటుంబ సభ్యులకు వారిపై ఆధారపడిన వారికి చెల్లించాలని, ఆలస్యమైతే బాధితులు నిలదొక్కుని తిరిగి మామూలు వ్యవహారాలు పడటం సాధ్యమవుదని అందుకేనే, ఇవి రెండు వెంటనే అందించాలని ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు మరియు జిల్లా మెజిస్ట్రేట్లకు విజ్ఞప్తి చేశారు. నూతన అమెండ్మెంట్ 2015, ప్రిన్సిపల్ ఆక్ట్ 1989 సెక్షన్ 21( 2 )(%ఱఱఱ%) అత్యాచార బాధితుల ఆర్థిక ,సాంఘిక పునరావాస నిమిత్తమై, నిబంధన జీవో ఎంఎస్. నెంబర్ :122 ప్రకారం అమలు చేయాలని ,రూల్స్ 17 (1 ),జీవో ఎంఎస్ నెంబర్: 113. జస్టిస్. డాక్టర్. కే. పున్నయ్య సిఫార్సులను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్పెషల్ యాక్ట్ లో కొనసాగుతున్న గ్యాపులను పూర్తి నివేదికను ఉమ్మడి కర్నూల్, జిల్లా కలెక్టర్లకు మరియు జిల్లా మెజిస్ట్రేట్లకు అందిస్తామని ఎస్సీ, ఎస్టీ నంద్యాల డివిజన్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్: కొమ్ము పాలెం శ్రీనివాస్ తెలియజేశారు. రికార్డు తనిఖీ సమయములో సోషల్ వెల్ఫేర్ అధికారులు సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 18:
జూన్ 18 న స్వాతంత్ర్య సమరయోధురాలు పాలకోడేటి శ్యామలాంబ వర్ధంతి సందర్బంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు పాలకోడేటి శ్యామలాంబ వర్ధంతి ని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్బంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.



# పీఎం కిసాన్ నిధులు విడుదల చేసిన ప్రధాని మోదీ

**అర్హులైన రైతులకు ఏటా రూ.6 వేల సాయం**
**రూ.2 వేల చొప్పున ఏడాదిలో మూడుసార్లు అందజేత**
**ఇవాళ రైతుల ఖాతాల్లో రూ.20 వేల కోట్లు జమ**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18:
రైతులకు తోడ్పాటు అందించేందుకు కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరిట ఏడాదిలో మూడు విడతలుగా ఆర్థిక సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తం రూ.6 వేలు అందిస్తుండగా, ఒక్కో విడతలో రూ.2 వేల చొప్పున అందిస్తున్నారు.
తాజాగా, ప్రధాని నరేంద్ర మోదీ నేడు పీఎం కిసాన్ నిధులను విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్ లోని తన నియోజకవర్గం వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో మోదీ ఈ నిధులను రైతుల ఖాతాల్లోకి బదిలీ చేశారు. మొత్తం 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ.20 వేల కోట్లు జమ చేశారు. 2019లో పీఎం కిసాన్ పథకం ప్రారంభించాక ఇప్పటివరకు 16 విడతల్లో నిధులు విడుదల చేశారు. ఇవాళ 17వ విడత నిధులు విడుదల చేశారు.

# నాడు నంద్యాల ప్రజల బాధలు చూశాను.. నేడు ప్రజలు తామే గెలిచామన్న సంతోషాన్ని చూశాను.

**-నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి ఇక అన్నీ మంచిరోజులే.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:
నంద్యాలలో ప్రజల ఆవేదన చూశాను , బాధలు విన్నాను , ఇబ్బందులు తెలుసుకున్నాను. అణచివేతను అర్థం చేసుకున్నాను. నేను కోరుకున్నట్లుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజా పాలన మొదలైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస) నందు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలు ఇంత పెద్ద ఎత్తున నన్ను కలవడానికి రావడం చాలా సంతోషంగా ఉందని నంద్యాలలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంలో ఉన్నారని. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారని తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారని. నాడు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ... తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారని .. నాడు అశాంతితో బతికిన ప్రజల



మనసులు నేడు తేలిక పడ్డాయిని మహిళలు తమ రక్షణపై, తల్లులు తమ బిడ్డల భవిష్యత్తు పై ధైర్యంగా ఉన్నారని. నంద్యాల ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయన్నారు. ఈ మార్పు నా మనసుకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుందన్నారు.
కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబునాయుడు పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయిని చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి ముందడుగు వేస్తుందని 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచి చేయాలనే చంద్రబాబు సంకల్పం నెరవేరుతుందన్నారు . ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుందని ప్రజలే సుప్రీం అని చాటి చెప్పిన తిరుగులేని తీర్పుతో ఇక కౌరవ సభ స్థానంలో గౌరవ సభ కొలువుదీరుతుంది అన్నారు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

# అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతా

**పులివెందుల వెళ్లాలని భావించిన మాజీ సీఎం జగన్**
**నిర్ణయం మార్చుకున్న జగన్**



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 18:
ఈ నెల 20న తాడేపల్లిలో వైసీపీ అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థులతో కీలక సమావేశంఈ నెల 21వ తేది నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ఎపి అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ ఈ సమావేశాలకు హాజరుకానున్నారు.. ఈ మేరకు వైసిపి ఒక ప్రకటన విడుదల చేసింది.. ఈ సమావేశాలలో కొత్తగా ఎన్నికైన సభ్యులతో ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.. అలాగే స్పీకర్ ఎన్నిక కూడా ఈ సమావేశాలలో జరగనుంది.. దీంతో జగన్ రేపటి నుంచి రెండు రోజుల పాటు సాగే పులివెందుల పర్యటనను రద్దు చేసుకున్నారు..